11న చలో విజయవాడను విజయవంతం చేయండి

డీహెచ్‌పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఒమ్మి రమణ

విశాలాంధ్ర - బొబ్బిలి: రాష్ట్రంలో దళిత ముస్లింలపై జరుగుతున్న దాడులకు నిరసనగా విజయవాడలో ఈనెల 11న జరిగే నిరసన కార్యక్రమానికి జిల్లాలో ఉన్న దళిత మైనారిటీ వర్గాలకు చెందిన వారంతా హాజరై విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు ఒమ్మి రమణ పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన సీపీఐ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. మూడున్నరేళ్లలో 20 మందికి పైగా దళితుల హత్య, 140 మందిపై దాడులు జరుగుతుంటే రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోకుండా రాజకీయ పదవులు కట్టబెడుతోందని ఆరోపించారు. డాక్టర్ సుధాకర్ నుంచి అచ్చెన్న వరకు ఎన్నెన్నో దాడులు, దారుణాలు, హత్యలు, వేధింపులు భరించలేక పలువురు ఆత్మహత్య చేసుకుంటున్నా, డ్రైవర్ను చంపి ఎమ్మెల్సీ డోర్ డెలివరీ చేసినా, నిత్యం ఎస్సీ, ఎస్టీల ముస్లింలపై దాడి ఘటనలు నిరంతరం జరుగుతున్నా ఒక్క దానిపైనా కూడా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి స్పందించలేదని అన్నారు. తమ్ముడు అవినాశకు కష్టంరాగానే అసెంబ్లీలోనే ప్రకటన చేశారని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను పక్కదారి పట్టిస్తూ కేవలం సంవత్సరానికి రూ.10 వేలు ఇస్తే ఆ కుటుంబాలు ఎలా ముందుకు సాగుతాయని ప్రశ్నించారు. ఉద్యోగ, ఉపాధి లేక దళిత కుటుంబాలు ఆర్థికంగా చితికిపోతున్నాయన్నారు. రాష్ట్రంలో దళితులు అభ్యున్నతికి 28 స్వయం ఉపాధి పథకాలను రద్దు చేసారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈనెల 11న చలో విజయవాడకు దళిత సంఘాలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దళితులను ఓట్ల కోసమే వాడుకుంటున్నారు తప్ప వారి ఎదుగుదలకు ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని విమర్శించారు. దళితులు, మైనార్టీలకు రక్షణ కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. చట్టం అగ్రవర్ణాలకు చుట్టంగా మారిందని అన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వచ్చాక ముస్లిం, దళితులుపై దాడులు ఎక్కువయ్యాయని, వారిని భయభ్రాంతులకు గురి చేస్తోందన్నారు. రాజ్యాంగాన్ని పాలకులు సరైన రీతిలో అమలు చేయడం లేదని, కేవలం వారి అవసరాలకు మాత్రమే ఉపయోగిస్తున్నారన్నారు. మనుధర్మ శాస్త్రాన్ని దేశంలో ప్రవేశపెట్ట దానికి బీజేపీ తహతహలాడుతోందని, అది జరిగే పని కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యువజన సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి కోట అప్పన్న, సీపీఐ పార్టీ పట్టణ కార్యదర్శి మునకాల శ్రీనివాస్, సీపీఐ పట్టణ నాయకులు పి.కృష్ణ, యాళ్ల జోగి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ దోపిడిదారులు వస్తున్నారు...అప్రమత్తంగా ఉండండి

మంత్రి బొత్స సత్యనారాయణ

విశాలాంధ్ర - గరివిడి: టీడీపీ దోపిడీదారులు వస్తున్నారు....ప్రజలు అప్రమత్తంగా వుండాలని, టీడీపీ నేతల మాటలను నమ్మొద్దని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. మండలంలో తోండ్రంగి గ్రామంలో నూతనంగా నిర్మించబడిన గ్రామ సచివాలయం, రైతు భరోసా, ఆరోగ్య ఉప కేంద్ర భవనాలను మంత్రి బొత్స విజయనగరం పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్, విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ శ్రీనివాసరావు చేతులు మీదుగా ప్రారంభించారు. అనంతరం మంత్రి బొత్స మాట్లాడుతూ ఎప్పుడైతే ఒక రాజకీయ నాయకుడు కాకుండా ఒక సేవకుడిగా పనిచేస్తాడో అప్పుడే అతడిపై, పార్టీపై మరువలేని అభిమానం పొందుతామని అన్నారు. గత ప్రభుత్వంలో గ్రామంలో ఒక పాఠశాల గాని, ఒక రహదారి పని జరిగినా అది పూర్తయ్యేసరికి ఆ ప్రభుత్వం కాలపరిమితి అయిపోయేదన్నారు. ఇప్పుడున్న మన ప్రభుత్వం పరిపాలన చూసుకున్నట్లు అయితే అభివృద్ధి పరుగులు పెడుతోందని అన్నారు. ఎక్కడ చూసినా ప్రతిఒక్కరికీ మేలు జరుగుతోం దన్నారు. అలాగే ఏ ఒక్క సమస్య వున్నా తమకు చెబితే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే అక్కడున్న అంగన్వాడీ కేంద్రం టీచర్‌లను, అందులో పనిచేస్తున్న ఆయా వర్కర్‌లను ఫుడ్ కిట్ల గూర్చి అడిగి తెలుసు కున్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ పేదవాడికి సంక్షేమ పథకాలు అందించి పేదవాడికి మరింత చేరువ అవుతున్నారని అన్నారు. ఇంతటి అభివృద్ధి చేస్తున్న సీఎం జగన్‌ను ఎలాగోలా ఈ రాష్ట్రానికి దూరం చేయాలనే ఆలోచనతో టీడీపీ నాయకులు లేనిపోని కుట్రలు చేస్తున్నారని అన్నారు. మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నాయకత్వంలో ఈ నాలుగు సంవత్సరాల కాలంలో ఎంత అభివృద్ధి, ఎంత సంక్షేమం జరుగుతుంది అనేది గుర్తించాలన్నారు. పార్లమెంట్ సభ్యులు బెల్లన చంద్రశేఖర్ మాట్లాడుతూ ఏదైతే ఆనాడు మన జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ కార్యక్రమలు అందిస్తామని అన్నారో ఆ మాటను ఈనాడు నిలబెట్టుకున్నారు అని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడా కూడా అవినీతి లేకుండా అర్హత వున్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేవిధంగా పనిచేస్తున్న ఏకైక ప్రభుత్వం వైసీపీ అన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు మీసాల విజయలక్ష్మి, జడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు, మాజీ ఏఎంసీ చైర్మన్ మీసాల విశ్వేశ్వరావు, స్థానిక సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

వైసీపీతోనే మన భవిష్యత్తు: ఎమ్మెల్యే బడ్డుకొండ

విశాలాంధ్ర - నెల్లిమర్ల: వచ్చే ఎన్నికలలో మళ్లీ వైసీపీ ప్రభుత్వం అధికారం చేపడితేనే మనకు భవిష్యత్ ఉంటుందని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పల నాయుడు అన్నారు. నెల్లిమర్ల మండలం అలుగోలు, జోగిరాజుపేట, బొప్పడాంలో ఆదివారం మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు ప్రతి ఇంటికీ వెళ్లి సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీశారు. ప్రజా మద్దతు పుస్తకంలో ప్రశ్నలను లబ్ధిదారులు అడిగి సర్వే చేశారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలలో వైసీపీని ఆదరించాలని కోరారు. సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని చెప్పారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు జనం గుండెల్లో నిలిచి పోయాయని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ అంబళ్ల సుధారాణి, జెడ్పీటీసీ గదల సన్యాసినాయుడు, సౌత్ సెంట్రల్ రైల్వే సలహా సభ్యులు అంబళ్ల శ్రీరాములు నాయుడు, మండల కన్వీనర్ చనమల్లు వెంకటరమణ, వైస్ ఎంపీపీలు పతివాడ సత్యనారాయణ, సారిక వైకుంఠం, నాయకులు మత్స శ్రీనివాసరావు, అంబళ్ల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

గుణుపూర్‌లో సత్సంగ సభ

విశాలాంధ్ర - డెంకాడ: మండలంలోని గుణుపూర్ గ్రామంలో ఆదివారం దివ్య జీవన సంఘం విజయనగరం గ్రామ ప్రజల ఆధ్వర్యంలో శ్రీ స్వామి చంద్రశేఖర ఉపన్యాసకులు ప్రవచనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు, ప్రదీప్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ హయాంలోనే నియోజకవర్గ అభివృద్ధి

డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: నగరపాలక సంస్థ పరిధి 35, 37 డివిజన్లలో సుమారు రూ. 25 లక్షల విలువైన పలు అభివృద్ధి పనులకు ఏపీ శాసనసభ ఉపసభాపతి కోలగట్ల వీరభద్ర స్వామి, నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ ఇసరపు రేవతి దేవి ఆదివారం ప్రారంభోత్సవం చేశారు. రెడ్డి వీధి, గణేష్ నగర్, బిసి కాలనీ ప్రాంతాల్లో సిసి రహదారులు, కాలువలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా జోనల్ ఇన్చార్జిలు బొద్దాన అప్పారావు, డాక్టర్ వీఎస్ ప్రసాద్, బాల బ్రహ్మారెడ్డి, కుమ్మరిగుంటి శ్రీని వాస్, కార్పొరేటర్లు చందక శ్రీను, ఆర్కే తదితరులు మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, స్థానిక శాసనసభ్యులు కోలగట్ల వీరభద్ర స్వామి హయాంలోనే నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందన్నారు. సీసీ రహదారులు, కాలువలు తదితర అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కొద్ది రోజుల్లోనే పూర్తి చేసి ప్రారంభించడం అరుదైన విషయమన్నారు. చెప్పి వెళ్లడమే కాదు.. చేసి చూపిస్తా అని నిరూపించిన ఏకైక నాయకుడు కోలగట్ల అని అన్నారు. ఇంట్లో కూర్చున్న రాజులను ఎవరు గెలిపించే పరిస్థితి లేదని, మాకు పనులు చేసే నాయకుడు కావాలని తెలిపారు. ప్రజలతోపాటు కార్యకర్తలకు కూడా కోలగట్ల వీరభద్రస్వామి అంటే ఒక భరోసా అన్నారు. టీడీపీ నాయకులకు, కార్యకర్తలకు ఆ భరోసా లేదన్నారు. రానున్న ఎన్నికల్లో మరలా కోలగట్లనే గెలిపించి, జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిగా చేసేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ తాత్రాజు కృష్ణ, నాయకులు గోవింద్, రాధా రాణి, వర్రి పద్మ తదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు ఆశయ సాధనకు కృషి చేయండి

విశాలాంధ్ర - బొబ్బిలి : భూ పోరాటాల యోధుడు, తనకున్న యావదాస్తిని పేద ప్రజలకు పంచిన మహానేత సీపీఐ ఉద్యమ నిర్మాత కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు 29వ వర్ధంతి కార్యక్రమాన్ని సీపీఐ పార్టీ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ, అఖిల భారత యువజన సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి కోట అప్పన్న, పట్టణ కార్యదర్శి మునకాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఒమ్మి రమణ మాట్లాడుతూ కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు జీవిత త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని నేటి యువత అణగారిన వర్గాలకు చెందిన ప్రజల హక్కుల కోసం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యువజన సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి కోట అప్పన్న, సీపీఐ పట్టణ కార్యదర్శి మునకాల శ్రీనివాస్, నాయకులు పి.కృష్ణ, యాళ్ళజోగి నాయుడు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు రఘుబాబు విరాళం

విశాలాంధ్ర - భోగాపురం: అంబేద్కర్ విగ్రహానికి కందుల రఘుబాబు విరాళం అందించారు. స్థానిక ఎస్సీ, బీసీ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న అంబేద్కర్ విగ్ర హానికి జిల్లా వైసీపీ కోశాధికారి కందుల రఘుబాబు 50 వేల రూపాయలు విరాళంను ప్రకటించారు. నగదును ఆదివారం ఎస్సీ, బీసీ కాలనీ అంబేద్కర్ యువసేన సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భోగాపురం మాజీ ఉప సర్పంచ్ కొమ్మూరు సుభూషణరావు, పడాల భాను ప్రకాష్, ఆళ్ల ఉదయ బాబు, ఎస్సీ, బీసీ కాలనీ అంబేద్కర్ యువసేన పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర - చీపురుపల్లి: చీపురుపల్లి పట్టణం జగన్నాథరాజు కాలనీలో సుమారు 22 లక్షల రూపాయలతో సాయిరాం మందిరం వెనుక సీసీ రోడ్, కాలువ నిర్మాణానికి చీపురుపల్లి మండల ఎంపీపీ ఇప్పిలి వెంకటనర్సమ్మ, చీపురుపల్లి మండల జడ్పీటీసీ వలిరెడ్డి శిరీష, చీపురుపల్లి మండల సీనియర్ నాయకులు ఐపిలి అనంతం తదితరులు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో యువ నాయకులు బెల్లాన వంశీకృష్ణ, సర్పంచ్ మంగళగిరి సుధారాణి, వైస్ ఎంపీపీ పతివాడ రాజారావు, ఎంపీటీసీ గెరిడీ రామదాసు, వార్డు మెంబర్లు సూరు దుర్గారావు, కర్ణపు ఆది, పెద్ది కృష్ణ, కె.వెంకటేష్, ఈశ్వరరావు, ఒమ్మి రమేష్, పిన్నింటి బలరాం కుమార్, మొండేటి కిషోర్, ప్రసాద్ పాల్గొన్నారు.

నేడు టీడీపీ నిరసనలు

విశాలాంధ్ర - శృంగవరపుకోట: ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలకు టీడీపీ పిలుపునిచ్చిందని, ఈ నెల 10వ తేదీ సోమవారం అన్ని 133 కేవీ, 32 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ల వద్ద నిరసనలు చేయాలని మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి పార్టీ శ్రేణులకు ఆదివారం తెలియజేశారు. శృంగవరపుకోట నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లో ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ల వద్ద నిరసన కార్యక్రమంలో, పార్టీలోని వివిధ హోదాలలో ఉన్న నాయకులు, అనుబంధ విభాగాల నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొనాలని పేర్కొన్నారు.

గ్రంథాలయంలో చదవడం మాకిష్టం

విశాలాంధ్ర - తెర్లాం: మండలంలో తెర్లాం శాఖ గ్రంథాలయంలో ఆదివారం చదవడం మాకిష్టం కార్యక్రమాన్ని నిర్వహించారు. గాంధీ జీవిత చరిత్ర, బాలమిత్ర కథలు, నీతి కథలు విద్యార్థులచేత చెప్పించారు. విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక గ్రంథాలయ అధికారి సి.హెచ్.కృష్ణమూర్తి, విద్యార్థులు పాల్గొన్నారు.

జగనన్నే మా భవిష్యత్తులో ఎమ్మెల్యే అలజంగి జోగారావు

విశాలాంధ్ర - సీతానగరం: మండలంలోని గాదెలవలస గ్రామంలో ఆదివారం జరిగిన జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో ఎమ్మెల్యే జోగారావు పాల్గొన్నారు. ఎమ్మెల్యే జోగారావు సచివాలయం కన్వీనర్లు, గృహసారథులు, వైసీపీ నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రజలను నేరుగా కలుసుకొని వారికి వైసీపీ ప్రభుత్వం వచ్చాక చేకూరిన లబ్ధి, పొందిన ప్రయోజనాలను వివరించారు. గత ప్రభుత్వంలో మోసపోయిన, మోసగించిన విధానాన్ని విడమరిచి రెండు ప్రభుత్వాలకు మధ్య ఉన్న వ్యత్యాసం కూడా వివరిస్తున్నారు. వారినుంచి మద్దతు స్వీకరిస్తూ వారి ఇంటి డోరుపై, వారి సెల్ ఫోన్‌పై జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ అనే స్టిక్కర్లు అతికించి వారితో కలిసి ఫోటో తీసుకుంటున్నారు. భవిష్యత్తులో కూడా జగన్ పాలనపై నమ్మకం ఉంచి మళ్లీ ఆయన పాలనే కావాలని, రావాలని ప్రజలు విశ్వసించడంతో పాటుగా ప్రభుత్వానికి మద్దతుగా ప్రజలందరూ మిస్డ్ కాల్ ఇచ్చి వారి పూర్తి స్థాయి మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మామిడి బాబ్జీ, ఎంపీపీ ప్రతినిధి బలగ శ్రీరాములునాయుడు, సర్పంచులు బొన్నాడ తిరుపతిరావు, సిరికి మహేశ్, స్టేట్ డైరెక్టర్ ఎస్.తిరుపతిరావు, బొన్నాడ శివ కుమార్, సీనియర్ నాయకులు బుడితి ముకుంద తదితరులు పాల్గొన్నారు.

12న ఎస్వీడీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

ప్రిన్సిపాల్ డాక్టర్ చింతల చలపతిరావు

విశాలాంధ్ర - పార్వతీపురం: స్థానిక శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 12న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతల చలపతిరావు తెలిపారు. అరబిందో ఫార్మా కంపెనీలో దాదాపు వివిధ రకాలకు చెందిన 275 ఉద్యోగాలు కోసం ఇంటర్వ్యూలు స్కిల్ డెవలప్మెంట్ అథారిటీ వారు నిర్వహిస్తారని తెలిపారు. ఇంటర్, బీఎస్సీ కెమిస్ట్రీ, బి ఫార్మసీ, మెకానికల్ డిప్లొమా కోర్సులు పూర్తి చేసిన వారు అర్హులని తెలిపారు. ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు తమ వివరాలను www.apssdc.in వెబ్ సైట్ నందు తప్పని సరిగా నమోదు చేసుకోవాలని కోరారు. అన్ని ధృవీకరణ పత్రాలతో పాటు బయోడేటా, ఆధార్ కార్డు, ఫోటో తదితర పత్రాలను తీసుకొని రావాలని కోరారు. మరిన్ని వివరాలకోసం జిల్లా స్కిల్ డెవలప్ మెంట్ అధికారి యు.సాయి కుమార్‌ను సంప్రదించాలని సూచించారు.

మొక్కజొన్న క్వింటాల్‌కు రూ.2500లు చెల్లించాలి

సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి తోటజీవన్న

విశాలాంధ్ర - సీతానగరం: మొక్కజొన్న క్వింటాకు రూ.2500లకు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట జీవన్న డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని బూర్జ గ్రామంలో ఆయన మొక్కజొన్న రైతులతో కలిసి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దీనిపై కలుగుచేసుకొని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. మొక్కజొన్న పంటకు గిట్టుబాటు ధర లభించక రైతులు అప్పుల పాలవుతున్నారన్నారు. దళారులు సిండికేట్‌గా ఏర్పడి మద్దతు ధర కంటే తక్కువకు కొనుగోలు చేసి రైతుల కష్టాన్ని దోచుకుంటున్నారని విమర్శించారు. వారం క్రితం క్వింటా మొక్కజొన్న రూ.2400లకు కొన్నారని, ఇప్పుడు రూ.1900లకు అంతకంటే ఇంకా తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారన్నారు. పార్వతీపురం మన్యం జిల్లాలో మొక్కజొన్న పంటను విస్తారంగా పండిస్తున్నప్పటికీ మొక్కజొన్నకు గిట్టుబాటు ధర లేక రైతులు నిలువు దోపిడీకి గురవుతున్నారని తెలిపారు. మొక్కజొన్న పంటకు రూ.2500లు మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేయాలని కోరారు. మొక్కజొన్న రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను మార్కెట్ యార్డు కమిషనర్ దృష్టికి తీసుకొని వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు కృష్ణా రావు, గోపినాయుడు, ధనంజయ తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో జాగ్రత్తలు తీసుకోవాలి: డీఐఓ

విశాలాంధ్ర - బెలగాం : వేసవి జాగ్రత్తలు తప్పనిసరని జిల్లా ఇమ్మ్యునైజేషన్ అధికారి (డి ఐ ఒ) డాక్టర్ టి.జగన్మోహనరావు అన్నారు. ఈ మేరకు ఆయన ఆదివారం పార్వతీపురం మండలం వెంకంపేట, పెదబొండపల్లి గ్రామాలను సందర్శించి వేసవికాలంలో ప్రబలే అనారోగ్య లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై స్థానికులకు అవగాహన కల్పించారు. వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉండటం వలన శరీరంలో నీటి శాతం తగ్గిపోతుందని ముఖ్యంగా వృత్తి రీత్యా బయట ప్రాంతాల్లో ఎండలో పనిచేసే వారికి మరింతగా ప్రభావం చూపుతుందని సరైన ముందస్తు జాగ్రతలు తీసుకోని యెడల వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉంటుందన్నారు. వడదెబ్బకు గురయ్యేటప్పుడు చర్మం పొడి బారడం, తలనొప్పి, వికారం, స్పృహ కోల్పోవడం సంభవిస్తాయని అలాంటప్పుడు వడదెబ్బకు గురైన వ్యక్తిని వెంటనే దగ్గర ఉన్న నీడ ప్రాంతంలో ఉంచి, గాలి తగిలేలా చూడాలని, స్పృహలో ఉన్నప్పుడు మాత్రమే నీరు ఇవ్వాలని సూచించారు. తదుపరి ఓఆర్ఎస్ ద్రావణం ఇచ్చి తీవ్రతను బట్టి దగ్గరలో ఉన్న ఆసుపత్రిలో చేర్చాలన్నారు. వృత్తి రీత్యా గానీ, ఏదైనా పనిమీద బయటకు వెళ్ళేముందు నీరు, మజ్జిగ, నిమ్మరసం మొదలగు ద్రావణాలను త్రాగాలని, అదేవిదంగా నీరు వెంట తీసుకువెళ్లాలని, అత్యవసరమైతే తప్ప ఉదయం 11 - 3 గం మధ్య బయట తిరగరాదని సూచించారు. లేత రంగు దుస్తులు ధరించాలని ఇవి ఉష్ణోగ్రతలను తక్కువగా గ్రహిస్తాయని, టోపీ లేదా గొడుగు ఉంచుకోవాలని, దాహం వేసే వరకు వేచి ఉండకూడదని ఎప్పటికప్పుడు నీరు, మజ్జిగ, నిమ్మరసం, బార్లీ మొదలగు ద్రావణాలను ఇంటిలో అందుబాటులో ఉంచుకొని త్రాగాలని అన్నారు. తద్వారా డీ హైడ్రేషన్‌కు గురికాకుండా ఉంటామని, మూత్రం పసుపు రంగులో ఉంటే డీ హైడ్రేషన్‌కు సూచన కావచ్చని అన్నారు.

సాధ్యమైనంత వరకు నీటి శాతం సమృద్ధిగా లభించే ఆహారం తీసుకోవాలని, ఎక్కువగా దాహార్తిని కలిగించే ఆహారానికి దూరంగా ఉండాలని సూచించారు. చిన్న పిల్లలు, వృద్దులు, గర్భిణీల పట్ల మరింత జాగ్రత్త తీసుకోవాలని, ఇంటి నివాసాల్లో గాలి బాగా తగిలేలా చూసుకోవాలన్నారు. గ్రామాల్లో వైద్య సిబ్బంది వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయని తెలియజేస్తూ అక్కడ కొంతమందికి ఒఆర్ఎస్ ప్యాకెట్లను అందజేశారు. ఎప్పటికప్పుడు అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది జయగౌడ్, దుర్గాప్రసాద్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం

వేర్వేరు ఘటనల్లో బాధితులకు సాయం అందజేత

విశాలాంధ్ర - పార్వతీపురం: గతనెలలో, ఫిబ్రవరి నెలలో సరాపాడు, అంటివలస గ్రామాల్లో ప్రమాదాల్లో మరణించిన, గాయాలు పాలైనవారికి ఏపీటీఎఫ్, పీఆర్‌టీయూ ఉపాధ్యాయ సంఘాల నాయకులతో పాటు పార్వతీపురం టౌన్ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న కె.కృష్ణమూర్తిలు సహాయాన్ని అందించారు. ఆదివారం వారు ఆయా గ్రామాలకు వెళ్లి సహాయాన్ని అందించారు. ఏపీటీఎఫ్ నేత దాసరి వెంకటనాయుడు, పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కాగాన విజయకుమార్, కొమరాడ మండల శాఖ అధ్యక్షులు కుమిలి గౌరీశంకర్రావు, జనరల్ సెక్రటరీ పాండ్రంకి శ్రీనివాసరావు, జిల్లా కౌన్సిలర్ డోలు, కొమరాడ మండల కార్యదర్శి సొండి, జిల్లా సెక్రటరీ తాన్న భాస్కరరావు, పార్వతీపురం మండల శాఖ అధ్యక్షులు బొత్స నారాయణస్వామి, ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.బాలకృష్ణ, కొమరాడ మండల శాఖ ప్రెసిడెంట్ ద్వారపురెడ్డి అప్పలనాయుడు, ఏగిరెడ్డి ఉదయ, చలంనాయుడు తదితరులు పాల్గొని సహాయాన్ని అందించారు. లారీ ఢీకొన్న సంఘటనలో అంటివలస గ్రామానికి చెందిన ఐదుగురు గిరిజన వ్యక్తులు మరణించిన సంగతి తెలిసిందే. ఆయా కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించారు. దీంతో పాటు గాయాలు పాలయిన వారికి కూడా ఆర్థిక సహాయం అందించారు. అలాగే సరాపాడు గ్రామంలో గోడకూలి మరణించిన జీలకర్ర మాణిక్యం, శంకర్రావు కుటుంబాలకు, గాయాలు పాలైన మెల్లికనూకరాజు, మండంగి రవి, జీలకర్ర హరి కుటుంబాలను కూడా పార్వతీపురం టౌన్ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న కె.కృష్ణమూర్తి బియ్యము, డబ్బులు ఇచ్చి సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

అనంతరాయుడుపేటలో మన సీతానగరం - మన జనసేన

విశాలాంధ్ర - సీతానగరం: మండలంలోని అనంత రాయుడుపేట గ్రామంలో రెండవ విడత మన సీతానగరం - మన జనసేన కార్యక్రమంను ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జనసేన సిద్ధాంతాల్ని, జనసేన పార్టీ అధికారంలోకి వస్తే చేయబోయే కార్యక్రమాల్ని కరపత్రాల రూపంలో ఇంటింటికీ పంచుతూ ప్రభుత్వం యొక్క వైఫల్యాలను వివరించామని ఐటీ వింగ్ నేత సత్యనారాయణ, జనసేన పార్టీ జిల్లా కార్యక్రమాల నిర్వహణ కార్యదర్శి అల్లు రమేష్‌లు తెలిపారు. అధికార వైసీపీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌ను అప్పుల ఆంధ్రాగా, అభివృద్ధికి దూరం చేసిందన్నారు. రాబోయే ఎన్నికల్లో నిజాయితీ కలిగిన పవన్ కళ్యాణ్‌కు ఒక అవకాశం ఇచ్చి మీ పిల్లల భవిష్యత్తుకు మంచిబాట, రైతుకు మేలు జరిగేలా చేయాలని కోరారు. రైతే రాజు అని నిరూపించే విధంగా ఉండాలన్నా, బడుగు బలహీనవర్గాలకు న్యాయం జరగాలన్నా, విద్య, వైద్యం సక్రమంగా అందాలన్నా కష్టం విలువ తెలిసిన నాయకుడు పవన్ కళ్యాణ్‌తోనే సాధ్యమని తెలిపారు. పవన్ రావాలి - పాలన మారాలి అనే నినాదంతో కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొట్యాడ మురళీ, భాస్కర్, శ్రావణ్, గౌరు నాయుడు, గణేష్, జనసైనికులు పాల్గొన్నారు.

టీడీపీ బలోపేతానికి కృషి చేయాలి

విశాలాంధ్ర - మక్కువ: మన్యం జిల్లా పార్వతీపురం మక్కువ మండలం ఏ.వెంకంపేట గ్రామంలో టీడీపీ మండల అధ్యక్షుడు పెంట తిరుపతి నాయుడు ఆధ్వర్యంలో ఆదివారం సమావేశం నిర్వహించారు. 21 పంచాయతీ ముఖ్య నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు. ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి పార్టీని బలోపేతం చేయాలని, అలాగే మన నియోజకవర్గంలో టికెట్ ఎవరికిచ్చిన కష్టపడి పని చెయ్యాలన్నారు. ఓటు వెరిఫికేషన్ చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు చొక్కాపు బుచ్చినాయుడు, శంబర ఎంపీటీసీ టి.పోలినాయుడు, ఎం.భాస్కర్‌రావు, వెలమల జగన్నాథం, చప్ప తిరుపతిరావు, గాడి సత్యం, కోన సర్పంచ్ కన్నమునాయుడు, మేలపు శ్రీనివాస్‌రావు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో...

తక్కువ ఖర్చు..అధిక దిగుబడి

- జిల్లాలో ప్రకృతి వ్యవసాయ సాగు విస్తీర్ణం పెంచేందుకు కృషి
- లక్షా 10 వేల ఎకరాల సాగు విస్తీర్ణం లక్ష్యం
- 57 వేల ఎకరాలలో కొనసాగుతున్న సాగు
- 9238 మహిళా సంఘాల భాగస్వామ్యం
- ప్రకృతి వ్యవసాయ సాగులో వెలుగు, జట్టు, వాసన్ సంస్థల సహకారం

విశాలాంధ్ర - పార్వతీపురం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమాజంలో వస్తున్న మార్పులను గమనించి ప్రకృతి వ్యవసాయ సాగుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పెద్ద ఎత్తున సాగు విస్తీర్ణం పెంచేందుకు కృషి చేస్తున్నారు. తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధ్యమని, రైతులు ప్రకృతి సాగు విస్తీర్ణంను పెంచాలని రైతు సాధికారిక సంస్థ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రకృతి వ్యవసాయ సంస్థలు రైతులలో అవగాహన పెంచి సాగు విస్తీర్ణం గణనీయంగా పెంచేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కార్యక్రమాలు చేస్తున్నారు. రైతులు ప్రకృతి వ్యవసాయసాగులో వాడే ద్రవ జీవామృతం, ఘన జీవామృతం, బీజామృతం, నీమాస్త్రం, అజ్ఞాస్త్రం, బ్రహ్మాస్త్రం, తూటికాడ కషాయం, మారేడుపత్ర కషాయం, శొంఠి కషాయం, దశపర్ని కషాయం, సప్త దాన్యాంకుర కషాయం, మీనామృత కషాయం, పుల్లటి మజ్జిగ కషాయం, విత్తన గుళికలు తయారీపై అవగాహన కల్పించి చైతన్యంను, పరిజ్ఞానంను కల్పించి రైతులను ప్రకృతి వ్యవసాయం సాగులో దృష్టి సారించేలా చర్యలు తీసుకొంటున్నారు. దేశవాడీ ఆవుల మూత్రం, పేడతో తయారు చేసే బీజామృతం, ఘన జీవామృతం ప్రకృతి వ్యవసాయ సాగులో గణనీయంగా ఫలితాలు సాధించడం జరుగుతుంది. రైతులు ఏపిసిఎన్ఎఫ్ సూచనలు పాటిస్తూ వ్యవసాయ సాగులో ముందుకు సాగుతున్నారు. దీంతోపాటు రసాయన ఎరువులు, పురుగు మందులు లేని ఆహార అలవాట్లను ప్రజలు నేడు ఆచరిస్తున్న వేళ ప్రకృతి వ్యవసాయ సాగులో ముందుకు సాగుతున్నారు.

గ్రామాల్లో ఏపీ సిఎన్ఎఫ్ ద్వారా రైతులు సాగుచేస్తున్న ప్రకృతి వ్యవసాయ సాగు విస్తీర్ణం పెంపు, ఉత్పత్తులకు మార్కెటింగ్, ఖరీఫ్, రబీలో పంటలసాగు తదితర అంశాల గూర్చి అధికారులు కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకొంటున్నారు.

జిల్లాలో ప్రకృతి వ్యవసాయ సాగుపై ప్రత్యేక చర్యలు:

పార్వతీపురం మన్యం జిల్లాలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జాయింట్ కలెక్టర్ ఆనంద్, ఇతర జిల్లా అధికారుతోపాటు ప్రజా ప్రతినిధుల సూచనలతో ప్రకృతి వ్యవసాయ సాగుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని రైతులను చైతన్యం చేస్తున్నట్లు జిల్లా వ్యవసాయ శాఖాదికారి రాబర్ట్ పాల్, జిల్లా ప్రకృతి వ్యవసాయం మేనేజర్ కె.షణ్ముఖరాజు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, వ్యవసాయశాఖ మంత్రి, రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్, రాష్ట్ర రైతు సాధికార సంస్థ ఎక్జిక్యూటివ్ వైస్ చైర్మన్ టి.విజయకుమార్, సిఈఓ రామారావుల ఆదేశాలు, సూచనలు మేరకు జిల్లాలో నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 9 వేల 238 సంఘాలకు చెందిన 53 వేల 586 మంది రైతులు లక్షా 10 వేల ఎకరాల విస్తీర్ణంలో సాగును లక్ష్యంగా నిర్ణయించగా ఇంతవరకు 36 వేల 846 మంది రైతులు 57 వేల 900 ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం సాగు చేస్తున్నారని చెప్పారు. అందరిలో మారుతున్న కాలానికి అనుగుణంగా రసాయన ఎరువులు, పురుగు మందులు లేని పంటలు గూర్చి అన్ని వర్గాల ప్రజలు ఆలోచన చేయడంతో ప్రకృతి వ్యవసాయం సాగుపై రైతులు పెద్ద ఎత్తున ముందుకు వస్తున్నారని తెలిపారు. రైతులు ప్రకృతి వ్యవసాయ సాగులో వాడే ద్రవజీవామృతం, బీజామృతం, విత్తన గుళికలు తయారీ, వివిధ కషాయల తయారీని ఎక్కువ మంది రైతులు నేర్చుకొని తక్కువ ఖర్చుతో కూడిన ప్రకృతి వ్యవసాయం సాగుపై దృష్టి సారిస్తున్నారని చెప్పారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా వరి, అపరాల పంటల సాగు, కూరగాయల పంటలను పండించడంతో పాటు వాటి దిగుబడి బాగుంటుందని తెలిపారు.

సకాలంలో వాటి అమ్మకాలు కూడా జోరుగా సాగుతున్నాయన్నారు. దీంతో పాటు రైతులకు ఖరీఫ్ సీజనుకు ముందు పొలాల్లో పచ్చిరొట్ట ఎరువుల విత్తనాలు జల్లడం వల్ల పెరిగే భూసారం గూర్చి కూడా అవగాహన పెంచడం జరుగుతుందని తెలిపారు. ఇటీవల ఐక్యరాజ్యసమితి ఈ సంవత్సరాన్ని అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటన చేసిన నేపథ్యంలో ప్రకృతి వ్యవసాయ సాగులో చిరుధాన్యాల సాగుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని రైతులను చైతన్యం చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ప్రకృతి వ్యవసాయ సాగు ద్వారా పండిస్తున్న పంటలు పార్వతీపురం, కురుపాం, సాలూరు తదితర రైతుబజారులలో విక్రయించే ఏర్పాట్లుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. జిల్లాలో ప్రకృతి వ్యవసాయ సాగులో వెలుగు, జట్టు, వాసన్ వంటి సంస్థలతో ఒప్పందం చేసుకొని జిల్లాలో ప్రకృతి వ్యవసాయ సాగు విస్తీర్ణం పెంచేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. రీజనల్ తెమాటిక్ లీడ్ అధికారి ప్రకాష్, రీజనల్ టెక్నికల్ ఆఫీసర్ హేమసుందర్ సూచనలు, సలహాలు పాటిస్తూ వ్యవసాయ సాగులో రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రకృతి వ్యవసాయ సాగులో జిల్లాలో జిల్లా మేనేజర్, అదనపు మేనేజర్, ఎస్ఎఫ్ఏ, డిజిటల్ మాస్టర్ ట్రైనర్, సిబ్బంది ఉండగా ప్రతీ మండలానికి ఒక ఫీల్డ్ మాస్టర్ ట్రైనర్, మండలంలోని క్లస్టర్‌కు ఒక సీఆర్పీ, గ్రామ స్థాయిలో ఐసిఆర్పిలు ఉండి రైతులకు ప్రకృతి వ్యవసాయ సాగులో అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల ఐటిడీఏలో చిరుధాన్యాలు సదస్సులో ఏపిసిఎన్ఎఫ్ సంస్థ ఏర్పాటు చేసిన స్టాళ్లను జిల్లా కలెక్టర్ చూసి వారి సాగు గూర్చి అడిగి సంతృప్తి వ్యక్తం చేశారు. దీంతోపాటు పార్వతీపురం మండలంలోని

బొండపల్లిలో ప్రకృతి వ్యవసాయ సాగును ఆకస్మికంగా సందర్శించిన జిల్లా జాయింట్ కలెక్టర్ ఆనంద్ అన్ని అంశాలను పరిశీలించి రైతులతో ముఖాముఖిగా మాట్లాడారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కోసం ప్రకృతి వ్యవసాయ సాగులో పంటలతోపాటు కాయగూరలు, ఆకుకూరలను చూసి వాటి ఉత్పత్తులు పెంచే చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

11న ఉపాధి కూలీల సమస్యలపై ధర్నా

సీపీఐ నియోజకవర్గ నేత దేగల

విశాలాంధ్ర - జామి: ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కూలీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఉదయం ఉపాధి హామీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు సీపీఐ నియోజకవర్గ నేత దేగల అప్పలరాజు తెలిపారు. మండలంలోని పలు గ్రామాలలో ఉపాధి హామీ కూలీలతో సమావేశమై మాట్లాడారు. గతంలో కూలీలకు టెంట్లను సరఫరా చేసేవారని, ప్రథమ చికిత్స బాక్సులను అందజేశారని, అలాగే మజ్జిగ, మంచినీరు అలవెన్స్ ఇచ్చారని గుర్తు చేశారు. ఈ ఏడాది కూలీలకు ఒక పూట కాకుండా రెండు పూటలా పనులు ఏర్పాటు చేయడం వల్ల చిన్నకారు రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారన్నారు. రోజంతా చేసిన తగిన గిట్టుబాటు ధర రావడం లేదన్నారు. ఈ సమస్యలపై మంగళవారం ఉదయం ధర్నా నిర్వహిస్తున్నామని, మండలంలోని అన్ని వర్గాల ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.

విద్యాశాఖ మంత్రి తీరు పట్ల ఆగ్రహం

విశాలాంధ్ర - గజపతినగరం: రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ తీరుపట్ల గజపతి నగరం మాజీ శాసనసభ్యులు, టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ కేఏ నాయుడు మండి పడ్డారు. ఆదివారం గజపతినగరంలో పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శృంగవరపుకోటలో జరిగిన ఆసరా సభ కోసం పరీక్ష రాస్తున్న 10వ తరగతి విద్యార్థులను ఇబ్బంది పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యాశాఖ మంత్రి అయి ఉండి కూడా బాధ్యతారహితంగా పరీక్షా కేంద్రానికి 50 అడుగుల దూరంలోనే సభ పెట్టి విద్యార్థులను ఇబ్బంది పెట్టడం ఏంటని ప్రశ్నించారు.

అగ్ని ప్రమాద బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్: అగ్ని ప్రమాద బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని జనసేన పార్టీ నాయకులు కోరారు. ఆ పార్టీకి చెందిన పార్వతీపురం మన్యం జిల్లా నాయకులు గొర్లి చంటి, వంగల దాలి నాయుడు, రాజాన రాంబాబు, వంగలపూడి నాని తదితరులు రాయగడ రోడ్డులో అగ్నిప్రమాద బాధితులు మండల శ్రీధర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. గత సోమవారం రాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో సుమారు రెండున్నర లక్షల రూపాయలు నష్టం జరిగిందని బాధితుడు వాపోయాడు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ అగ్ని ప్రమాద బాధతున్ని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.

నేడు ప్రభుత్వ పింఛనుదారుల నెలవారీ సమావేశం

విశాలాంధ్ర - బెలగాం: పార్వతీపురం మన్యం జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పింఛనుదారుల ఏప్రిల్ నెలవారీ సమావేశం ఈనెల 10వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు స్థానిక బెలగాం రైతుబజారు సమీపంలో గల ప్రభుత్వ పింఛనుదారుల సంఘ భవన సముదాయంలో నిర్వహించనున్నట్టు పార్వతీపురం మన్యం జిల్లా ప్రభుత్వ పింఛనుదారుల సంఘ కార్యదర్శి దొడ్లంకి గణపతిరావు తెలిపారు. ఈ సమావేశంలో ఇన్‌కమ్ టాక్స్ గురించి వివరించడం జరుగుతుందని తెలిపారు.

చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర - చీపురుపల్లి: మండలంలో వేంచేసియున్న శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో భక్తుల సౌకర్యార్థం చలివేంద్రం, మజ్జిగ పంపిణీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీ బెల్లాన వంశీ కృష్ణ, ఇప్పిలి ఆనంతం, అప్పలనర్సమ్మ, ఎంపీటీసీ దంపతులు వలిరెడ్డి శిరీష, మంగళగిరి సుధారాణి, సర్పంచ్, గ్రామ పెద్దలు, ధర్మకర్తల మండలి సభ్యులు, కార్యనిర్వహణాధికారి జి.శ్రీనివాస్, చైర్మన్, ధర్మకర్తల మండలి సభ్యులు ఇప్పిలి సూర్యప్రకాష్ (గోవింద్) పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - చీపురుపల్లి: చీపురుపల్లి మానవీయత స్వచ్ఛంద సేవా సంస్థ బీవీ గోవింద రాజులు ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు జరిగింది. పలువురు వైద్యులు ఈసీజీ, బీపీ, షుగర్, బోన్స్ డేన్సిటీ (అరుగుదల) పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రెడ్డి రాజారత్నం నాయుడు, బొబ్బిలి అభిమాని ఫౌండేషన్, విజయనగరం రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ నానీబాబు, ప్రవీణ్, ఆర్థో మెడికవర్ సిబ్బంది పాల్గొన్నారు.

లోకానికి వెలుగు చూపిన రారాజు జీసస్

డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: యేసు సిలువ మరణం మానవాళి పాప విమోచనానికి దోహద పడిందని, పాపులను పునీతులను గావించేందుకు క్రీస్తు శిక్ష అనుభవించారని రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. ఏసు ప్రేమాలయం నిర్వాహకులు పాస్టర్ అలజంగి రవికుమార్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం క్రీస్తు పునరుద్ధరణ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోకానికి వెలుగులు చూపిన రారాజు జీసస్ అని, ప్రజలందరికీ పాపాల నుండి కాపాడే లోక రక్షకుడు ఏసు అని అన్నారు. ఆయన బోధనలు ప్రతి ఒక్కరికి అనుసరణీయాలని అన్నారు. క్రీస్తు బోధనల ప్రకారం ప్రతి ఒక్కరూ శాంతి, సహనం పాటించాలని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా క్రైస్తవులు నిర్వహించుకునే పండుగలలో క్రీస్తు పునరుద్ధరణ పండుగ ఎంతో ప్రముఖమైందని అన్నారు. ఈ సందర్భంగా క్రీస్తును స్తుతిస్తూ పాస్టర్ ఆలపించిన గీతాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కోట వద్ద నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ పట్టణ పురవీధుల గుండా సాగి తిరిగి కోట వద్దకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో డాక్టర్ చారుదం, బిషప్ సుదర్శన రావు ప్రసంగాలు అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో క్రైస్తవ సోదరులు, సోదరీమణులు పాల్గొన్నారు.

న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాల్సిందే

విశాలాంధ్ర - బెలగాం : ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల తమ న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఏపీ జేఏసీ అమరావతి పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గౌట్టాపు శ్రీరామ్మూర్తి, బిజి ప్రసాదరావు అన్నారు. ఎపి జెఎసి అమరావతి పార్వతీపురం మన్యం జిల్లా ఆధ్వర్యంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాల నాయకులు నల్ల కండువాలను వేసుకుని ఆర్టీసీ కాంప్లెక్స్ గుండా పాత బస్టాండ్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించి ప్లకార్డులను చేతబట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రతినెలా ఒకటవ తేదీకి జీతాలు చెల్లించకపోవడం విచారకరమని, 11వ పిఆర్సీ, నాలుగు డిఎ ఎరియర్ల విషయంలో స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. తక్షణమే సిపిఎస్‌ను రద్దు చేయాలని, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించి, వారికి జీతాలు పెంచాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో మన్యం జిల్లా జెఎసి అసోసియేట్ చైర్మన్ మరిపి శ్రీనివాసరావు, నాయకులు అమరపు సూర్యనారాయణ, కుమార్, నర్సింగరావు, డిఎ నాయుడు, కెవి భవాని, రాములమ్మ పాల్గొన్నారు.

కతోలిక దేవాలయంలో క్రీస్తు పునరుత్థాన పండుగ

విశాలాంధ్ర - శృంగవరపుకోట : శృంగవరపుకోట కతోలిక దేవాలయంలో క్రీస్తు ప్రభు పునరుత్థాన మహోత్సవ పండగను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. క్రీస్తు ప్రభు మహోత్సవ పండుగ ఉపదేశాన్ని రెవరెండ్ ఫాదర్ వర్గీస్ రెవరెండ్ ఫాదర్ అల్లం చిన్నపరెడ్డి బోధించారు. విశ్వాసులు భక్తిశ్రద్ధలతో ఈస్టర్ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

శ్రీ సాయి కృష్ణా వాకర్స్ క్లబ్ సేవలు అభినందనీయం

వాకర్స్ ఇంటర్నేషనల్ గోల్డ్ డోనర్ పిన్నింటి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: శ్రీ సాయి కృష్ణా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక కణపాక, మహంతవీధి శివాలయంలో ఆదివారం మెగా వైద్య శిబిరాన్ని, పి.జి. స్టార్ హాస్పిటల్ సౌజన్యంతో క్లబ్ అధ్యక్షుడు చెల్లూరి శ్రీనివాసరావు (సి.హెచ్.రమణ) నిర్వహించారు. ముఖ్య అతిథులుగా 42వ డివిజన్ కార్పొరేటర్ పిన్నింటి కళావతి, డిస్ట్రిక్ట్ 102 గవర్నర్ కర్రోతు సత్యం హాజరై మాట్లాడారు. శ్రీ సాయి కృష్ణా వాకర్స్ క్లబ్ సేవలు అభినందనీయమని, ప్రజలకు ఉపయోగకరమైన ఇటువంటి సేవలు తృప్తితోపాటు గుర్తింపును ఇస్తాయని, ప్రజలందరూ ఇటువంటి వైద్య శిబిరాల్లో సేవలను వినియోగించుకోవాలని సూచించారు. బివి, షుగర్ పరీక్షలు నిర్వహించిన పి.జి.స్టార్ హాస్పిటల్ ప్రముఖ వైద్యులు డాక్టర్ చాందిని, లాబ్ టెక్నీషియన్ కాంత, హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ అభిషేక్‌కు వాకార్స్ క్లబ్ పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వైద్య సేవలు అందించిన డాక్టర్ చాందినిను క్లబ్ సభ్యులంతా సత్కరించారు. కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ డిప్యూటీ గవర్నర్ ఈపు విజయ్ కుమార్, క్లబ్ పెద్దలు పిన్నింటి సూర్యనారాయణ, క్లబ్ గౌరవ సలహాదారులు ఎ.తిరుపతిరావు, స్థానిక పెద్దలు రాంబార్కి రామానాయుడు, మాజీ కౌన్సిలర్ కొండ్రు శ్రీను, తెలుగు యువత నాయకుడు మాతా బుజ్జి, మజ్జి అదిబాబు, మహంతి అప్పన్న, దొంతల శ్రీను, మహంతి వీధి యూత్, క్లబ్ సీనియర్ సభ్యులు తాడ్డి ఆదినారాయణ, ఆర్.సి.హెచ్. అప్పలనాయుడు, పైడయ్య, శ్రీనివాస్ మాస్టారు, జనార్ధన్ మాస్టారు, కోట్ల ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అవనాపు సూరిబాబు వర్ధంతి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: విజయనగరంలో వైసీపీ ఆద్యులు, వ్యవస్థాపక నాయకులు, విజయనగరం మున్సిపల్ మాజీ చైర్మన్ దివంగత అవనాపు సూరిబాబు 11వ వర్ధంతి సందర్భంగా ఆదివారం కుటుంబ సభ్యులు, వైసిపి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు ఘనంగా నివాళులు అర్పించారు. సూరిబాబు తనయుడు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల యూత్ వింగ్ జోనల్ ఇంచార్జ్ అవనాపు విక్రమ్, ఉమ్మడి విజయనగరం జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (డీసీఎంఎస్) చైర్ పర్సన్ డాక్టర్ అవనాపు భావన దంపతుల ఆధ్వర్యంలో నివాసంలో వర్ధంతి సభ నిర్వహించారు. ముందుగా అవనాపు సూరిబాబు చిత్రపటం వద్ద జ్యోతి వెలిగించి, పూలమాలలు వేశారు. సూరన్న అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అవనాపు విక్రమ్ మాట్లాడుతూ తమ తండ్రి ఆశీస్సులతో సమాజంలో గౌరవంగా బ్రతకగలుగుతున్నామని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్లేందుకు నిరంతరం శ్రమిస్తున్నామని అన్నారు. ఈ వర్ధంతికి విజయనగరంలోని జొన్నగుడ్డి రామాలయానికి 50 వేల రూపాయల విరాళం అందజేశామన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ ఈ వర్ధంతి కార్యక్రమంలో మొక్కలు పంపిణీ చేశామని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్ పర్సన్ డాక్టర్ అవనాపు భావన, వైసీపీ సీనియర్ నాయకులు కాళ్ళ గౌరీశంకర్, నెల్లిమర్ల మున్సిపల్ వైస్ చైర్మెన్ సముద్రపు రామారావు, బొబ్బిలి మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ రియాజ్ ఖాన్, రామశింగు ప్రసాద్, దుక్క లక్ష్మి, గుంప అప్పలరాజు, జి.కృష్ణంరాజు, వంకర గురుమూర్తి, యర్రంశెట్టి రఘు, యర్రంశెట్టి పైడిరాజు (వాలి), సోము రాజేంద్ర ప్రసాద్, యర్రంశెట్టి శ్రీనివాస్, యర్రంశెట్టి రమణమూర్తి, సాధు కృష్ణ, గాడు భాను, సంకురుబుక్త నగేష్, ఏర్నింటి నర్సింగరావు, ముని లక్ష్మణరావు, బలివాడ రమణ, గలావెల్లి గోపి, మద్దిల అప్పలనాయుడు, కనకల మురళి, కంటుభుక్త చంటి, రాయిన శ్రీను, అవనాపు శ్రీను, బొండపల్లి ఉదయ్ పాల్గొన్నారు.

ఇన్‌చార్జ్ ఆదేశాల మేరకే పని చేస్తాం

మండల టీడీపీ నాయకుల స్పష్టీకరణ

విశాలాంధ్ర - జామి: వచ్చే ఎన్నికలలో అభ్యర్థి ఎవరనేది అధిష్టానం నిర్ణయిస్తుందని, అంతవరకు అధిష్టానం నియమించిన ఇన్‌చార్జ్ ఆదేశాల మేరకే పని చేస్తామని మండల టీడీపీ (గజపతినగరం నియోజకవర్గ) నాయకులు స్పష్టం చేశారు. ఆదివారం భీమసింగిలోని పార్టీ కార్యాలయంలో మండల టీడీపీ సమావేశం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు పోలిపర్తి స్వామి నాయుడు, ప్రధాన కార్యదర్శి ధనియాల పైడిరాజు, పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి కొత్తలి సూర్యారావు తదితరులు ఆధ్వర్యంలో వివిధ గ్రామాల నాయకులు తమ గ్రామ సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షుడు మాట్లాడుతూ అభ్యర్థి విషయం పక్కనపెట్టి అందరం పార్టీ ఆదేశాల మేరకు కార్యక్రమాలను చేయాలని అన్నారు. ఐక్యమత్యానికి మారుపేరైన పార్టీలో ఉంటూ విభేదాలు సృష్టించడానికి ప్రయత్నించ రాదన్నారు. గ్రామాల్లో పార్టీ కార్యక్రమాలను చురుగ్గా సాగించాలని, అందుకు తగిన సహకారం తాము అందిస్తామని గ్రామ నాయకులకు ఆయన భరోసా ఇచ్చారు. మండలంలోని 12 గ్రామాలను క్లస్టర్లుగా విభజించడం జరిగిందని, ఆయా క్లస్టర్ ఇన్చార్జులు ఓటర్ లిస్ట్‌లపై తగిన దృష్టి సారించాలన్నారు. మాజీ జెడ్పీటీసీ బండారు పెదబాబు మాట్లాడుతూ త్వరలో మండల స్థాయిలో అన్ని గ్రామాలు కలిపి భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముకుంద శ్రీను, సత్య నారాయణ, వేణు, టి.అప్పారావు పాల్గొన్నారు.

రాష్ట్ర ఒలింపిక్ అసోసియేషన్ ఈసీ మెంబర్‌గా సిహెచ్ వేణుగోపాల్‌రావు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: చిత్తూరులో జరిగిన రాష్ట్ర ఒలింపిక్ అసోసియేషన్ జనరల్ బాడీ ఎలక్షన్స్‌లో విజయనగరం జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సిహెచ్ వేణుగోపాలరావు రాష్ట్ర ఒలింపిక్ అసోసియేషన్ ఈసీ మెంబర్‌గా ఎన్నికయ్యారని విజయనగరం జిల్లా ఒలింపిక్ అధ్యక్షులు గురాన అయ్యలు తెలిపారు. చిత్తూరులో ఆదివారం ఓ ప్రైవేట్ హోటల్లో రాష్ట్ర ఒలింపిక్ అసోసియేషన్ జనరల్ బాడీ ఎలక్షన్స్ జరిగాయి. అధ్యక్షులుగా ఆర్కే పురుషోత్తంను ఏకగ్రీ వంగా ఎన్నుకోవడం జరిగింది. ఆ ఎన్నికల్లో ఈసీ మెంబర్‌గా సిహెచ్ వేణుగోపాలరావు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల ధన్యవాదములు తెలిపారు.

విశాలాంధ్ర

సోమవారం 10, ఏప్రిల్ 2023

ఆలోచింపజేసిన రన్ ఫర్ జీసస్ ర్యాలీ

విశాలాంధ్ర - వేపాడ: మండలంలోని బానాది గ్రామ బ్యూలా బ్లెస్సింగ్ చర్చ్ ఫాస్టర్ రెవ. బి. జాన్ హైడ్ సారథ్యంలో బానాది బల్లంకి, ఎం సింగవరం గ్రామాలకు చెందిన క్రైస్తవ సోదరులు నిర్వహించిన రన్ ఫర్ జీసస్ కార్యక్రమం అందరినీ ఆలోచింపజేసింది. యేసుక్రీస్తు గుడ్ ఫ్రైడే రోజు సిలువ వేయబడి చనిపోగా తిరిగి ఆదివారం నాడు తిరిగి లేచిన శుభసందర్భంగా క్రైస్తవ సోదరులంతా బానాది బల్లంకి, ఎం సింగవరం గ్రామాల్లో నిర్వహించిన రన్ ఫర్ జీసస్ కార్యక్రమంలో భాగంగా సువార్త ప్రకటించారు. ఈ సందర్భంగా యేసు క్రీస్తు భక్తి గీతాలను ఆలా పిస్తూ ర్యాలీ నిర్వహించారు.

16తో చెరకు క్రషింగ్ పూర్తి

విశాలాంధ్ర-రేగిడి : రేగిడి మండలం సంకిలి ఇఐడి ప్యారి షుగర్స్‌ఈ నెల 16న చెరుకు క్రషింగ్ పూర్తి చేయనున్నట్లు ఆ సంస్థ అసోసియేట్ ఉపాధ్యక్షులు ఏ నాగ శేషారెడ్డి తెలిపారు. 2022-23 చెరకు క్రషింగ్ 5.85 లక్షల మెట్రిక్ టన్నులు కాగా, ఆదివారం నాటికి 4.52 లక్షల మెట్రిక్ టన్నులు క్రషింగ్ ఆడినట్లు తెలిపారు. కటింగ్ పర్మిట్లు కావలసిన రైతులు సిడిఓ, సిడిఏలను కలవాలన్నారు. కేన్ జీఎం రమేష్ రెడ్డి, అప్పారావు,సింహాద్రి ఉన్నారు.

ఆకట్టుకున్న చిన్నారుల కోలాటం

విశాలాంధ్ర - రేగిడి: రేగిడి మండలం సంకిలి గ్రామంలో చిన్నారుల కోలాటం పలువురిని ఆకట్టుకుంది. రాజాం మండలం బొద్దాం గ్రామానికి చెందిన చిన్నారి విద్యార్థులు కోలాటం నేర్చుకుని ఆయా గ్రామాల్లో పండగలకు, సంబరాలకు, తిరునాళ్ల సందర్భాల్లో కోలాటం ప్రదర్శనలుస్తుంటారు.శ్రీరామ నవమి ముగింపు సందర్భంగా ఆదివారం సంకిలి గ్రామంలో కోలాట ప్రదర్శన నిర్వహించడంతో పలువురు చూసి అభినందించారు. చిన్నారులకు ప్రోత్సాహకాలు అందించారు.

కమాండో గోవింద్ మృతి దేశానికి తీరని లోటు

విశాలాంధ్ర - చీపురుపల్లి: ఇటీవలే కలకత్తాలో నేవీ పారాచూట్ సాధారణ ట్రైనింగ్‌లో పారాచ్యూట్ తెరుచుకోకపోవడం వలన చీపురుపల్లి నియోజకవర్గం గరివిడి మండలం పర్ల గ్రామానికి చెందిన కామాండో గోవింద్ మరణించారు. గోవింద్ కుటుంబాన్నీ పరామర్శించి గోవింద్ చిత్ర పటానికి పూలమాల వేసి రాష్ట్ర బాలల హక్కుల కమిషనర్ చేర్మెన్ కేసలి అప్పారావు, ఉత్తరాంధ్ర విద్యార్థి సేన వ్యవస్థాపకుడు డాక్టర్ సుంకరి రావణమూర్తి నివాళులర్పించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ గోవింద్ కుటుంబానికి కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు తరుపున కోటి రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందిచాలని గోవింద్ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం కల్పించాలని ఉంతరాంధ్ర విద్యార్థి సేన వ్యవస్థాపకులు డాక్టర్ సుంకరి రవణమూర్తి డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో గుర్ల ఆంధ్రజ్యోతి రిపోర్టర్ చందాక సూర్యనారాయణ, టీవీ 5రిపోర్టర్ లక్ష్మునాయుడు, గ్రామ సర్పంచ్, మీడియా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద నిరసన

విశాలాంధ్ర - సీతానగరం: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు వివిధ రూపాల్లో పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని కోరుతూ అప్పయ్యపేట విద్యుత్ సబ్ స్టేషన్ ముందు నిరసన కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు మండల టిడిపి అధ్యక్ష, కార్యదర్శులు కొల్లి తిరుపతిరావు, రౌతు వేణుగోపాల నాయుడులు తెలిపారు. అప్పయ్యపేట సబ్ స్టేషన్ వద్ద జరిగే నిరసన కార్యక్రమంకు మండలంలోని టిడిపి కుటుంబ సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలనికోరారు.

135 కేజీల గంజాయి స్వాధీనం

విశాలాంధ్ర - శృంగవరపుకోట: ఎస్.కోట మండలం, దొర్లపాలెం జంక్షన్ (తాటిపూడి రోడ్డులో) వద్ద రోడ్డు పక్కన పార్కింగ్ చేసి అనుమానాస్పదంగా ఉన్న కారును పోలీసులు తనిఖీ చేయగా డిక్కీలో 135 కిలోల గంజాయిని గుర్తించారు. స్వాధీనం చేసుకున్న గంజాయితో పాటు ఒరిస్సా రిజిస్ట్రేషన్ ఓడి 23ఏ 6157 నెంబరు గల కారును పోలీసు స్టేషనుకి తరలించి ఏఎస్ఐ వెంకటరమణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పలువురిని టిడ్కో ఛైర్మన్ పరామర్శ

విశాలాంధ్ర - పార్వతీపురం:ఏపి. టిడ్కో ఛైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ ఆదివారం నాడు విశాఖ కేర్ ఆస్పత్రిలో గుండె శస్త్రచికిత్స చేసుకొన్న దాసును, అదే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చినమరికిచెందిన బి. సుజాతలను పరామర్శించారు. ఇటీవల శస్త్రచికిత్స చేసుకొనేందుకు అవసరమైన రక్త మార్పిడికి కావలసిన సహకారం కోసం ఆప్స్ గ్రూప్లో బ్లడ్ కోసం అడుగగా వెంటనే స్పందించి రక్తాన్ని అందించినందుకు వారి కుటుంబ సభ్యులందరూ ఛైర్మన్ ప్రసన్నాకు కృతజ్ఞతలు తెలిపారు. వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని భవిష్యత్లో ఏటువంటి అవసరమైన సహాయం కావాల్సిన సహాయం అందించేందుకు అండగా ఉంటానని తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యంను ఇచ్చారు.

లారీ ఢీకొని వృద్ధుడు మృతి

విశాలాంధ్ర - శృంగవరపుకోట : ఎస్.కోట మండలం, ధర్మవరం శివారు ప్లైవుడ్ కంపెనీ ఎదురుగా ఆదివారం రాత్రి లారీ ఢీకొన్న ఘటనలో పోతనాపల్లి గ్రామానికి చెందిన పూడి బంగారయ్య (69) అనే వృద్ధుడు అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ప్రమాద సంఘటనకు సంబంధించి స్థానికులు, పోలీసులు తెలియజేసిన వివరాలు ప్రకారం.. పోతనాపల్లి నుండి ధర్మవరం వైపు టీవీఎస్ మోపెడ్ పై వెళ్తుండగా ఎదురుగా వస్తున్న లారీ ఢీకొనడంతో వృద్ధుడు బంగారయ్య మృతి చెందాడని తెలిపారు. కాగా మృతుని భార్య కొంతకాలం క్రితం చనిపోగా వివాహమయిన కుమార్తె లక్ష్మి ఉంది. కుమార్తె లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

'మా నమ్మకం నువ్వే జగన్'

విశాలాంధ్ర - విజయనగరం: విజయనగరం మండలం ద్వారపూడి లో జరిగిన మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం లో పాల్గొన్న గ్రీవెన్స్ సెల్ జోనల్ ఇంచార్జ్ డోల మన్మధ కుమార్ పాల్గొన్నారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్య క్రమాలు వివరించారు.

చీపురుపల్లి: చీపురుపల్లి మండలం రామలింగాపురం సచివాలయం పరిధి పుర్రేయవలస గ్రామంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. సచివాలయం కన్వీనర్ సారి

క ఆనంద్, కంది అరుణ, వలంటీర్లు ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమాన్ని వివరించారు. సచివాలయం కన్వీనర్లు మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు గురించి వివరించి వారి అనుమతితో మొబైల్ స్టిక్కర్, కరపత్రాలు అందజేశారు. జగనన్నకు మద్దతు తెలిపే ప్రతి కుటుంబం 8296082960 నంబర్‌కి మిస్డ్ కాల్ ఇచ్చే విధంగా ప్రతి ఇంటికి వెళ్ళి చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పంచాయతీ మెంబర్లు సిరియాల శ్రీను, నీలాద్రి హరిబాబు, కంది శ్రీరాము, అప్పలనాయుడు, సత్యం, నూకరాజు, సూర్యన్నారాయణ, గొల్లబాబు, సచివాలయం వాలంటీర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.

హడ్కో కాలనీలో

చీపురుపల్లి గ్రామ పంచాయతిలో హడ్కో కాలనీలో జగనన్నే మా భవిష్యత్తు అనే కార్యక్రమం 3 వ రోజు ప్రారంభించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీపీ ఇప్పిలి అనంతం, వైస్ ఎంపీపీ పతివాడ రాజారావు, యు నాయకులు బెల్లాన వంశీ, గ్రామ సర్పంచ్ మంగళగిరి సుధారాణి, సచివాలయ కన్వీనర్లు ఒమ్మి రమేష్, గేరిడి రామదాసు, వార్డు మెంబర్ సూరు దుర్గారావు, బుంగ కనకేశ్వర రావు, కర్ణపు అది, శంకరరావు, ఆచారి, వాలంటీర్లు గృహ సారథులు పాల్గొన్నారు.

సీతానగరం: మండలంలోని కొత్తవలస, గెద్దలుప్పి, బల్లకృష్ణాపురం, బగ్గందొరవలస, చెల్లమునాయుడు వలస గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంను ఆదివారం నిర్వహించారు. గ్రామంలోని ప్రజల ఇళ్లకు వెళ్లి వారిని నేరుగా

కలుసుకొని వారికి వైసీపీ ప్రభుత్వం వచ్చాక చేకూరిన లబ్ధి, పొందిన ప్రయోజనాలను ముందుగా వివరించారు. ఇంటి తలుపుపై జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ అనే స్టికర్‌ను, ఫోన్‌పై స్టిక్కర్ను అతికించి వారితో కలిసి ఫోటో దిగారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు రెడ్డి అప్పల నాయుడు, తిరుపతిరావు నాయుడు, నడిమింటి రామకృష్ణ, నారాయణరావు, ఎంపీటీసీ సత్యనారాయణ, శ్రీనివాసరావు, దాసరి నాగరత్నం, తదితర నాయకులు, కన్వీనర్లు, గృహ సారథులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

కొత్తవలస గ్రామంలో

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తున్నారని 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో

సీఎం జగన్మోహన్ రెడ్డి కి మద్దతుగా నిలవాలని కొత్తవలస సర్పంచ్ రెడ్డి అనిత అప్పలనాయుడు కోరారు. ఆదివారం సీతానగరం మండలంలోని కొత్తవలస గ్రామంలో నిర్వహించిన జగనన్నే మాభవిష్యత్తు ప్రచారంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ గత ప్రభుత్వానికి వైసీపీ ప్రభుత్వానికి ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలకు వివరించారు. సంక్షేమ పథకాలను వివరించే కరపత్రాలను పంపిణీ చేసి,గోడ స్టిక్కర్లను అతికించారు.ఈ కార్యక్రమంలో కొత్తవలస గ్రామపంచాయతీపరిధిలో సచివాలయం కన్వీనర్ రెడ్డి అనిత అప్పలనాయుడు, వాలంటీర్స్, గృహ సారదులు, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్స్,గృహసారథులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

నిడగల్లు, పెదంకలం, లచ్చయ్యపేట గ్రామాల్లో

సీతానగరం మండలంలోని నిడగల్లు, పెదంకలం, లచ్చయ్యపేట గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంను ఆదివారం నిర్వహించారు.గ్రామంలోని ప్రజల ఇళ్లకు వెళ్లి వారిని నేరుగా కలుసుకొని వారికి వైసీపీ ప్రభుత్వం వచ్చాక చేకూరిన లబ్ధి,

పొందిన ప్రయోజనాలను ముందుగా వివరించారు. ఇంటి తలుపుపై జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ అనే స్టికర్ ను మరియు ఫోన్ పై స్టిక్కర్ను అతికించి వారితో కలిసి ఫోటోదిగారు. ఈకార్యక్రమంలోఎంపిపి బలగ శ్రీరాములు నాయుడు జెడ్పీటీసీ బాబ్జి, వైస్ ఎంపిపి సూర్యనారాయణ ,సర్పంచులు గాజాపు శ్రీను, బలగ శ్రీను, కృష్ణ తదితర నాయకులు,కన్వీనర్లు,గృహ సారథులు,వాలంటీర్లు పాల్గొన్నారు. సుమిత్రాపురంలో సర్పంచ్ ఉమా మహేశ్వరరావు ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.

వెంకటపురం, కాశాపేట, చిన్నయ్యవలసలలో

మండలంలోని వెంకటపురం, కాశాపేట, చిన్నయ్య వలస

గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంను ఆదివారం నిర్వహించారు. గ్రామంలోని ప్రజల ఇళ్లకు వెళ్లి వారిని నేరుగా కలుసుకొని వారికి వైసీపీ ప్రభుత్వం వచ్చాక చేకూరిన లబ్ధి, పొందిన ప్రయోజనాలను ముందుగా వివరించారు. ఇంటి తలుపుపై జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ అనే స్టిక్కర్‌ను, ఫోన్‌పై స్టిక్కర్ను అతికించి వారితో కలిసి ఫోటోదిగారు. ఈ కార్యక్రమంలో తెంటు వెంకట అప్పల నాయుడు, సత్యం మా స్టారూ, శ్రీనివాసరావు, బుడితి గౌరు నాయుడు, ముకుంద, ఏగిరెడ్డి గోపాల్ కన్వీనర్లు, గృహ సారథులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

మరిపివలసలో మాజీ ఎంపీపీ ఆధ్వర్యంలో

సీతానగరం మండలంలోని మరిపివలస, సూరమ్మపేట

గ్రామంలో శనివారంనాడు మాజీ ఎంపీపీ బొంగు వరలక్ష్మి, మండల వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు బొంగు చిట్టి రాజు ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని ప్రజల ఇళ్లకు వెళ్లి వారిని నేరుగా కలుసుకొని వారికి వైసీపీ ప్రభుత్వం వచ్చాక చేకూరిన లబ్ధి, పొందిన ప్రయోజనాలను ముందుగా వివరించారు. అలానే ప్రతీఇంటి వద్ద ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని, సంక్షేమ పథకాలను వివరించి వారి ఆమోదం పొందిన తరువాత డోరుపై జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ అనే స్టికర్‌ను, ఫోన్ పై స్టిక్కర్ను అతికించి వారితో కలిసి ఫోటో దిగారు. ప్రజాసంక్షేమ పాలనను కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి బాసటగా నిలిచి మళ్లీ వచ్చే ఎన్నికల్లో ఆయనను సీఎంగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన సర్పంచ్ చిట్టపుడి సాంబన్నదొర, సహకార సంఘం అధ్యక్షుడు మండల త్రినాథ్, బొంగు పద్మ ,కన్వీనర్లు, నాయకులు, గృహ సారథులు,వాలంటీర్లు పాల్గొన్నారు.

జోగమ్మపేటలో....

సీతానగరం మండలంలోని జోగమ్మపేట గ్రామంలో ఆదివారం మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పోల ఈశ్వరనారాయణ ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని ప్రజల ఇళ్లకు వెళ్లి వారిని నేరుగా కలుసుకొని వారికి వైసీపీ ప్రభుత్వం వచ్చాక చేకూరిన లబ్ధి, పొందిన ప్రయోజనాలను ముందుగా వివరించారు. ఇంటి తలుపుపై జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ అనే స్టికర్‌ను, ఫోన్‌పై స్టిక్కర్ను అతికించి వారితో కలిసి ఫోటో దిగారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన కె. శ్రీనివాసరావు, వెంకట నాయుడు, కన్వీనర్లు, గృహ సారథులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

పెదబోగిలిలో

సీతానగరం మండలంలోని పెదబోగిలి మేజర్ పంచాయతీలోని సీతానగరం, పెదబోగిలి, అప్పయ్యపేట, బుద్ది పేట గ్రామాలో ఆదివారంనాడు జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని ప్రజల ఇళ్లకు వెళ్లి వారిని నేరుగా కలుసుకొని వారికి వైసీపీ ప్రభుత్వం వచ్చాక చేకూరిన లబ్ధి, పొందిన ప్రయోజనాలను ముందుగా వివరించారు. ఇంటి తలుపుపై జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ అనే స్టికర్ ను మరియు ఫోన్‌పై స్టిక్కర్ను అతికించి వారితో కలిసి ఫోటో దిగారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసిలు కిరణ్ కుమార్, సూర్యనారాయణ, కన్వీనర్లు రమేశ్, కిషోర్, పిన్నింటి రామారావు, వెంకటరమణలు తదితర కన్వీనర్లు, గృహ సారథులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

తెర్లాం: మండలంలో అన్ని గ్రామాల్లో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం జెడ్పీటీసీ జి.లూర్దు నిర్వహించారు. లోచర్ల సచివాలయం పరిధిలో ఆదివారం మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో జడ్పీటీసీ గర్భపులూ, జడ్పీటీసీ ప్రతినిధి గర్భపు రామారావు, మాజీ సర్పంచ్ మర్రాపు చిన్నం నాయుడు, వైసీపీ నాయకులు, కన్వీనర్స్, గృహసారథలు, వాలంటీర్స్, కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి గత ప్రభుత్వనికి ఈ ప్రభుత్వనికి ఉన్న తేడా ప్రజలకి వివరించారు. రానున్న 2024 ఎన్నికల్లో కూడా మళ్ళీ

సీఎంగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవడం మన అందరి బాధ్యత అని ప్రతి ఇంటికి వెళ్లి ప్రచారం చేశారు.

వేపాడ: మండలంలోని నీలకంఠరాజుపురం గ్రామంలో

ఆదివారం నిర్వహించిన జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో జిల్లా సెంట్రల్ బ్యాంక్ చైర్మన్ వేచలపు వెంకట చిన రాము నాయుడు పాల్గొన్నారు. ముందుగా కార్యక్రమంలో భాగంగా నాడు నేడు పాలనలో వ్యత్యాసాన్ని వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం పథకాలను ప్రజలకు వివరిస్తూ, ఇంటింటికి ఐదు ప్రశ్నలతో కూడిన ప్రజా మద్దతును ప్రజల వద్ద తీసుకున్నారు. అలాగే గ్రామంలోని ప్రతి ఇంటికి తిరిగి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వివరిస్తూ, రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న స్టిక్కర్‌ను తలుపులపై అతికించారు. ఈ సందర్భంగా డిసిసిబి చైర్మన్ మాట్లాడుతూ కుల, మత, ప్రాంత, భేదాలు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించిన జగనన్నను మళ్లీ రాష్ట్ర ముఖ్యమంత్రిగా గెలిపించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్‌తో పాటు కన్వీనర్ గండి బాలకృష్ణ, మీడియా కోఆర్డినేటర్ వీటిపి నాయుడు, గ్రామ వాలంటీర్లు, గృహసారథలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

గజపతినగరం: ప్రజా సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నామని గజపతినగరం ఎమ్మెల్యే అప్పల నరసయ్య అన్నారు. ఆదివారం మండలంలోని బంగారమ్మ పేట గ్రామంలో గ్రామ సర్పంచ్ బుగత సత్యనారాయణ ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు గూర్చి ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించారు. ఇంకా అర్హులు ఎవరైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయం అన్నారు. ప్రజలకు ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గార తవుడు, మండల పార్టీ అధ్యక్షులు బూడి వెంకటరావు, వైసీపీ నాయకులు బెల్లాన త్రినాధరావు, మండల సురేష్, సామంతుల పైడి రాజు, పల్లి సంజీవి, కనకల సుబ్రమణ్యం, మండలంలోని వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.